**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 7 ఆదివారం, ఏప్రిల్ 7, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2




# అంతిమ విజయం మాదే..: రాహుల్

### మోదీ దగ్గర ఈడీ, సీబీఐ, సంపద ఉంటే.. మా దగ్గర నిజాయతీ, ప్రజల ప్రేమ ఉన్నాయి

### తుక్కుగూడ జనజాతర సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్

హైదరాబాద్: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీటీంగా ఉన్న బీఆర్ఎస్‌ను ఓడించామని.. లోక్‌సభ ఎన్నికల్లో ఏ టీం బీజేపీని ఓడిస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మోదీ దగ్గర ఈడీ, సీబీఐ, సంపద ఉన్నాయని.. తమ దగ్గర నిజాయతీ, ప్రజల ప్రేమ ఉన్నాయని చెప్పారు. అంతిమ విజయం నిజాయతీది, ప్రజల ప్రేమదేనన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించామని.. న్యాయపత్రం పేరిట విడుదల చేసిన ఈ మేనిఫెస్టోకు ఐదు గ్యారంటీలు ఆత్మలాంటివని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, ఇప్పటివరకు 20వేల ఉద్యోగాలిచ్చామని, త్వరలోనే మరో 50వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని ప్రకటించారు. తెలంగాణ దేశానికి మోడల్ కావాలని ఆకాంక్షించారు. శనివారం రాత్రి హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ జన జాతర సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులందరికీ ఏడాదికి రూ.లక్ష వేతనంతో అప్రెంటిస్‌షిప్ పథకాన్ని ప్రారంభించబోతున్నాం. నారీ న్యాయ్ పేరుతో ఏటా రూ.లక్షను ప్రతి




కుటుంబంలోని ఒక మహిళకు ఇస్తాం. ఇది విప్లవాత్మక మార్పు. దీనిద్వారా దేశ ముఖచిత్రం మారబోతోంది. కిసాన్ న్యాయ్ పథకం ద్వారా రుణమాఫీ చేస్తాం. పంటల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించబోతున్నాం. స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తాం. శ్రామిక్ న్యాయ్ పథకం ద్వారా కార్మికులు, కూలీలకు కనీస వేతనాలు అమలు చేస్తాం. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారితో పాటు ఇతర రంగాల్లోని కార్మికులకు రోజుకు రూ.400 కనీస వేతనం ఇస్తాం.

**బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలనుకుంటోంది**

దేశంలోని పౌరులందరికీ రక్షణ కల్పించే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. కానీ మేం ఆ పని చేయనీయం. బీజేపీ హింసను ప్రోత్సహిస్తోంది. మత విద్వేషాలు రేపుతోంది. అదే మా పోరాటం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే. మా విప్లవాత్మక మేనిఫెస్టో దేశ ముఖచిత్రాన్ని మార్చబోతోంది. అది దేశ ఆత్మ. పేదలు, రైతులు, మహిళలు, యువకుల జీవితాలను మార్చగలదు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుంది. జైహింద్... జై తెలంగాణ" అంటూ రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని ముగించారు.

## 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు: ఉత్తమ్ కుమార్‌రెడ్డి



25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభా కర్‌తో కలిసి ఆయన మీడియా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒళ్లంతా పొగరుతో నిండిపోయి... కళ్లు నెత్తికెక్కి... ముఖ్యమంత్రిగా అడ్డగోలుగా ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. అందుకే 104 ఎమ్మెల్యేల నుంచి 39 మందికి పడిపోయారని... ఇప్పుడు అందులోను ఇరవై, ఇరవై ఐదు మంది కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ శాఖను, ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది కేసీఆర్ అని విమర్శించారు. నిన్న కేసీఆర్ మాట్లాడిన భాష దారుణంగా ఉందని మండిపడ్డారు. లత్కోర్... రండలు... చవటలు... దద్దమ్మలు అని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ గారూ... మేమేం దొంగ పాస్‌పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు... గొప్ప చరిత్రతో వచ్చామని... బాధ్యతలను నిజాయితీగా నెరవేరుస్తున్నామన్నారు. మీలా కాంట్రాక్టర్లకు బ్రోకర్లుగా పని చేయలేదని విమర్శించారు. కేసీఆర్ అలా మాట్లాడినందుకు సిగ్గు.. శరం ఉండాలని ధ్వజమెత్తారు. బ్రోకర్‌గా పని చేశారన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం వైఎస్ జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారన్నారు. రూ.90వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు కట్టలేకపోయావని విమర్శించారు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో అయితే ఉరిశిక్ష వేస్తారన్నారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో నిత్యం సమీక్షిస్తున్నామన్నారు.



## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దున్నపోతుతో సమానం: కేటీఆర్

సిరిసిల్ల: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్న తమ నేత కేసీఆర్.. ఎర్రటి ఎండలో ప్రజల్లో తిరిగితే.. సీఎం రేవంత్ ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం దున్నపోతుతో సమానమని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయిన నాలుగు నెలల్లోనే వ్యవసాయం సంక్షోభం వస్తుందని ఊహించలేదని.. ఇలాంటి దుస్థితికి కారణం సీఎం రేవంత్ రెడ్డి సర్కారే అని మండిపడ్డారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతుదీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ. 7 వేల కోట్లు సిద్ధంగా పెట్టామని అయితే రైతుబంధు ఇవ్వొద్దంటూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆపిందని గుర్తు చేశారు. రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు.



# లిక్కర్ స్కాం కేసులో ట్విస్ట్.. కవితకు కొత్త టెన్షన్!

ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే పలు సంచలనాలు నమోదయ్యాయి. ఈ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస? ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలులో ఉన్నారు. వారిని ఈ కేసు విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారిస్తోంది. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. వివరాల ప్రకారం.. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతిచ్చిన ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. కవిత పిటిషన్‌పై ఎప్పుడు విచారణ జరుపుతామో ఈరోజు చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఇక, ఈ అంశంలో తన రిప్లై ఇచ్చేందుకు సమయంలో ఇవ్వాలని కోర్టును సీబీఐ కోరింది. దీంతో, సీబీఐ విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను ఏప్రిల్ పదో తేదీకి వాయిదా వేసింది. అనంతరం, అప్పటి వరకు స్టేటస్ కో మెయింటైన్ చేయాలని కవిత తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న తర్వాతే ఎలాంటి ఆదేశాలైనా జారీ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.

# మోసానికి మారుపేరు చంద్రబాబు

### కావలి బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్



నెల్లూరు: 'మోసం, అబద్ధాలు, వెన్నుపోట్లు, కుట్రలు.. ఈ పాత్రలన్నీ కలిపితే చంద్రబాబు. సినిమాల్లో విలన్ క్యారెక్టర్లలో మనకు నచ్చనివన్నీ కలిపితే పుట్టే కొత్త క్యారెక్టర్ అన్నమాట. ఈ క్యారెక్టర్.. చంద్రబాబును 4 నెలలుగా నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా. 14 ఏళ్లు సీఎంగా చేశావు.. 3 సార్లు సీఎంగా చేశానని చెప్పుకుంటావు. మరి నీ పేరు చెబితే పేదలకు గుర్తుకొచ్చే పథకం కనీసం ఒక్కటంటే ఒక్కటైనా ఉందా? నువ్వు చేసిన మంచి పని ఏదైనా ఉందా? మీ ముందే, మీ సమక్షంలో.. ఇలా సిద్ధం సభల్లో లక్షలాది మంది ముందు ఇప్పటికే ఎన్నోసార్లు అడిగాను. నాకైతే సమాధానం చెప్పలేదు. పోనీ, మీకైనా చెప్పాడా.. అంటే అదీ లేదు' అని సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపడ్డారు. ఇదే మోసాల బాబును మరో ప్రశ్న కూడా అడిగానన్నారు. 'ఎన్నికల ముందు మూడుసార్లు ఎన్నికల మేనిఫెస్టో అంటూ రంగు రంగుల కాగితాలు ఇచ్చావు. ఎన్నికలైన తర్వాత ఒక్కసారి అయినా ఇలా.. నాలా.. పబ్లిక్‌గా నీ మేనిఫెస్టో చూపించి, ఇదిగో నా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు.. ఇదిగో నెరవేర్చాను.. అని చెప్పావా? మేనిఫెస్టోలో నీవు చెప్పింది ఒక్కటైనా అమలు చేశావా? చంద్రబాబు ఎన్నికలకు ముందు మాత్రమే మేనిఫెస్టో చూపిస్తాడు. ఆ తర్వాత అది చూపించరు. నాకైతే చూపించలేదు. పోనీ మీకైనా చూపించాడా? అసలు మేనిఫెస్టో కాపీలైనా చూపించే దమ్ము, ధైర్యం, నిబద్ధత నీకు ఉందా బాబూ..?' అని నిప్పులు చెరిగారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం ఆయన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి బహిరంగ సభలో మాట్లాడారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

### వైసీపీ నుంచి టీడీపీలోకి పెరిగిన వలసలు

### సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు టీడీపీ బాట పడుతున్న వైనం



ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. ఇవాళ పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. జంగా కృష్ణమూర్తికి చంద్రబాబు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన ఎలా ఉందో అందరికీ తెలుసని, రాష్ట్రాన్ని మళ్లీ గాడినపెట్టాలంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమని అన్నారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయ కుడు అని కొనియాడారు. అందుకే తాను టీడీపీలో చేరుతు న్నానని వెల్లడించారు. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో రాక్షస పాలన నెలకొందని, ఇసుక, మైనింగ్ తో అక్రమా ర్కులదే రాజ్యం నడుస్తోందని జంగా కృష్ణమూర్తి విమర్శిం చారు. రాష్ట్రంలో సుపరిపాలన రావాలన్నా, పల్నాడు ప్రాంతంలో పరిస్థితులు చక్కబడాలన్నా చంద్రబాబు నాయకత్వం అవసరమని అన్నారు. జంగా కృష్ణమూర్తి ఇటీవలే వైసీపీకి రాజీనామా చేశారు.

# మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొని రైతులకు మద్దతు తెలిపిన కూనూరు గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్

**కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని రైతులను రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని తెలియచేస్తూ ఇచ్చిన హామీలు అమలుచెయ్యాలి**






యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు కనీసం పంట మద్దతు దర ఇవ్వాలని కోరుతు పంట ధాన్యం పైనా క్వింటాల్ కి బోనాస్ గా 500 రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం పైన్న డిమాండ్ చేస్తూ భువనగిరిలో రైతు బజారు దగ్గర బాబు జగ్ జీవన్ స్టాచు దగ్గర రైతులకు మద్దత్తుగా నిలబడి రైతులకోసం నిరసన కార్యక్రమం నిర్వహించి దీక్ష చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో రైతుల నిరసన దీక్ష నిరసనలో పాల్గొన్న భువనగిరి మండలం కూనూరు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్,చీమలకొండూరు పల్లెర్ల జంగీర్,ముత్తిరెడ్డి గుడ్డెం గ్రామశాఖ అధ్యక్షులు సత్యనారాయణ,వీరవెల్లి గ్రామశాఖ అధ్యక్షులు రేపక యాదగిరి,బస్వాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు రాంచందర్,అనాజ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షులు అశోక్,రామచంద్రాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ఎల్లయ్య,పెంచికలాపహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు నర్సింహ,చందుపట్ల గ్రామశాఖ అధ్యక్షులు సత్యనారాయణ,బండసోమరం గ్రామశాఖ అధ్యక్షులు అశోక్ తిమ్మాపూర్ గ్రామశాఖ అధ్య క్షులు డొక్కాన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ నిరసన దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల





యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని రైతు బజార్(బాబు జగ్జీవన్ రావు చౌరస్తా) వద్ద రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని రైతులను ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులకు కనీసం పంట మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ పంట ధాన్యం పైన కుంటాలకి బోనస్ గా 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐదు సంవత్సరాలు రైతుల కోసం ప్రజల కోసం ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్,జెడ్పీటిసి బీరు మల్లయ్య,భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, బీబీనగర్ మండలం మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,వివిధ మండలల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,రాచమల్ల శ్రీనివాస్, తుమ్మల వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శులు చింతల సుదర్శన్ రెడ్డి,మామిళ్ల రత్నయ్య,రవీంద్ర, మాజీ జెడ్పీటిసి మొగుళ్ళ శ్రీనివాస్, నాయకులు ఆకుల ప్రభాకర్,అతికం లక్ష్మీనారాయణ ,కేశవపట్నం రమేష్ కొంతం లింగయ్య గౌడ్,గుంటిపల్లి లక్ష్మీనారాయణ,ఎర్ర శేఖర్ రెడ్డి, కొంతం భాస్కర్ గౌడ్,జెడ్పీటిసిలు,వివిధ గ్రామాల ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**వరి పంటకు 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలిలి**

**ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి**

**రైతు సమస్యలపై రైతులకు ఇచ్చిన హామీల అమలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.**

**ఆర్డీవో కు వినతి పత్రం అందజేత**



భద్రాచలం ఏప్రిల్ 06 (జనసముద్రం న్యూస్)తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు రాష్ట్రంలో రైతాంగ ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండిపోతున్న పంట పొలాల రైతుల ఆవేదనపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు కొరకు టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం రెవిన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మానె రామకృష్ణ,గొడవర్తి నరసింహమూర్తి,తాండ్ర వెంకట రమణారావు,వాసు రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ప్రజలకు అమలు గాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని కేవలం గత ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారం చూపించి రైతులకు నీరు వదలకుండా కక్షపూరితంగా పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని రైతుల ఉసురు కాంగ్రెస్ కి తప్పకుండా తగులుతుందని అన్నారు.ఎన్నికల్లో వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇప్పిస్తామని చెప్పి 4 నెలల కాలంలో ఐదు రూపాయలు కూడా బోనస్ ఇవ్వలేదని ఆరోపించారు. డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు మేలుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేంతవరకు బిఆర్ఎస్ నిష్క్రమించని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు,పిల్లారి శెట్టి మురళి,దర్రా దామోదర్,సత్యనారాయణ,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యాలు,దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి,టిఆర్ఎస్ పార్టీ చర్ల మండలం నాయకులు దొడ్డి తాతారావు,అజీజ్ రాము,అయినవోలు పవన్ కుమార్,తెల్లం లక్ష్మీనారాయణ,పంజా రాజు,కాకి అనిల్,కృష్ణ,దుమ్ముగూడెం మండల కార్యదర్శి కణితి రాముడు,ఉబ్బా వేణు,జానీ పాషా, దామెర్ల శ్రీను,లంకా శివ,భద్రాచలం మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్,కోటగిరి ప్రబోధ్ కుమార్, కోలా రాజు మహిళా నాయకులు సీతామహాలక్ష్మి,గుంజ ఏడుకొం డలు,లంకపల్లి విశ్వనాథ్,దారపునేని రాంబాబు,రామకృష్ణ,శివ,గుంజ బాబు, పాల్గొన్నారు..

# భద్రాచలంలో జోరుగా అధిక వడ్డీ వ్యాపారం

**మితిమీరుతున్న ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టాలి.**

**అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా**

**పట్టించుకోని అధికారులు ఏటా రూ. కోట్లలో వ్యాపారం**

**బాధితుల్లో చిరువ్యాపారులు, రైతులు**

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ దోపిడీ దందాలు**

**అదిక వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని**



%జూ×(మీూ%) మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ డిమాండ్

భద్రాచలం ఏప్రిల్ 6 (జన సముద్రం న్యూస్)భద్రాచలం పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో చర్ల దుమ్ముగూడెం భద్రాచలంలో ప్రైవేటు వ్యాపారస్తుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరుతున్నాయని అన్నారు పట్టణ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఈ వడ్డీదంతా కొనసాగుతుందని అన్నారు పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వారి రక్తాన్ని ఈ వ్యాపారులు జలగల పీలుస్తున్నారని అన్నారు చిరు వ్యాపారస్తులైన తోపుడు బండ్లు చాటు చికెన్ చిల్లర దుకాణాలు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాపారం కొనసాగుతుందనీ అన్నారు తమ వద్దకు అప్పుకు వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కలా వడ్డీ వసూలు చేస్తున్నారనీ చిరు వ్యాపారస్తులు తోపుడుబండ్ల నిర్వాహకులు ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు పెట్టుబడుల కోసం డైలీ ఫైనాన్స్ వారిని ఆశ్రయిస్తూ ఉంటారు ఉదయం 900 ఇస్తే సాయంత్రానికి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు అంటే రోజుకి ఒక్కొక్కరిపై 100 రూపాయలు వసూలు చేస్తున్నారనేది అర్థమవుతుంది మరికొందరు 9000 రూపాయలు ఇచ్చి ఒక్క వారంలో పదివేల రూపాయలు రూపాయలు వసూలు చేస్తున్నారు దీన్నిబట్టి చూస్తే ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుందనేది అర్థమవుతుంది సకాలంలో వడ్డీ అప్పు కట్టకపోతే వారి ఇంటిని భూమిని వాహనాలను తనకా పెట్టుకుంటున్నారు పోతున్న ఈ వ్యాపారం పూర్తిగా చట్ట విరుద్ధమైనటువంటిది అయినప్పటికీ ఇంత జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇది అత్యంత ధారణంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పరిగణిస్తుంది వెంటనే అధికారులు స్పందించి చట్టం విరుద్ధంగా నడుస్తున్న ఈ ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు వడ్డీ వ్యాపారం న్యాయబద్ధంగా ప్రజల వద్ద వడ్డీని తీసుకోవాలని పిలుపునిచ్చారు లేనియెడల కచ్చితంగా బాధిత ప్రజల తరఫున పోరాటం నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయన్న కొండ కౌశిక్, చన్నం మోహన్ రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## తుక్కుగూడ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగునాయక్ మరియు దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ చలో తుక్కుగూడకు దామరచర్ల మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ కిషన్ నాయక్,నాగయ్య,శివ చరణ్,జేతియ,సుకియ,శంకర్,కుర్ర ఉదయ్,రాకేష్,గొల్ల రమణ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ నూతన జయంతి కమిటీ ఎన్నిక

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ ఏప్రిల్ 6:మహాత్మ జ్యోతిరావు పూలే 19వ నూతన జయంతి కమిటీని హుజురాబాద్ లోని హైస్కూల్ మైదానంలో పూలే అంబేద్కర్ వాదులు , వివిధ ప్రజా సంఘాల నాయకులు, గత జ్యోతిరావు పూలే జయంతి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయంతి కమిటీ అధ్యక్షుడుగా ఉప్పు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రాజకుమార్, గౌరవ అధ్యక్షులుగా శ్రీమతి గందె రాధిక శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, సొల్లు బాబు, వేల్పుల రత్నం , సందేల వెంకన్న, ఎర్రబొజ్జు నారాయణ, ఉపాధ్యక్షులుగా చల్లూరి రఘుచారి ,రామ్ సారయ్య , తాటిపాముల రాము, సొల్లు సునీత, ఎర్రబొజ్జు శారద కార్యదర్శులుగా ఏనూరి అశోక్ ,దాట్ల ప్రభాకర్ ,వేల్పుల భాస్కర్, వేముల పుష్పలత, రావుల రాజేష్ ,ప్రచార కార్యదర్శిగా తులసి లక్ష్మణమూర్తి, సాంస్కృతిక కార్యదర్శులుగా రామ్ రాజేశ్వర్, కందే తిరుపతి, కోశాధికారిగా తాళ్లపల్లి అమరేందర్ గౌడ్ ,గౌరవ సలహాదారులుగా బుర్ర కుమార్ గౌడ్, రొంటాల సుమన్ , డాక్టర్ తడికమళ్ళ శేఖర్, కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ , ఎగ్గోజు ప్రసాద్ , ఎర్ర శ్రీధర్ మరియు కార్యవర్గ సభ్యులుగా భోగం రమేష్ ,నడిగోటి రమేష్, ప్రతాపగిరి శ్రీనివాస్, ఎర్ర రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .సమావేశ అనంతరం నూతన అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి లకు సన్మానం చేశారు



## జన జాతర బహిరంగ సభకు భారీగా బయలుదేరిన దేవత్ పల్లి కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 6నాంపల్లి మండల పరిధిలోని దేవత్ పల్లి గ్రామం ముఖ్య నాయకుల ఆద్వర్యంలో తుక్కుగూడలో జరుగుతున్న జన జాతర బహిరంగ సభకు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుదిమెట్ల యాదయ్య, పోలేపాక వెంకటేష్, మారేపాక కొండల్,పాల వెంకన్న, అచారి,రత్నాకర్, లక్ష్మయ్య, రాములు,ముదిగొండ యాదయ్య,చారి, సోషల్ మీడియా కోఅర్టినర్ ముదిగొండ సైదయ్య తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఐకెపి ద్వారా నాంపల్లి మండల కేంద్రం మార్కెట్ యార్డ్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 06 నాంపల్లి మండల కేంద్రం మార్కెట్ యార్డ్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సమస్త సెర్ప్ ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర, ఏపీఎం వినోద్ కుమార్ అనంతరం ఆమె మాట్లాడుతూ, ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ 2203, కామన్ గ్రేడ్ రూ, 2183 కొనుగోలు చేయబడును అన్నారు.రైతులందరు వరి ధాన్యాన్ని తూర్పాల పట్టుకొని తాలు మట్టి పెఢలు లేని ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలి అన్నారు. వరి ధాన్యం తీసుకువచ్చిన రైతులు 1 భూమి పట్టా పాసు బుక్కు జిరాక్స్,2 ఆధార్ కార్డు జిరాక్స్,3 బ్యాంక్ ఎకౌంటు బుక్ జిరాక్స్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. వరి దాన్ని కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం చేస్తారన్నారు. తేమ 17% లోపు ఉండాలి అన్నారు. ప్రతి రైతు నుండి ఎకరాకు 32 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయబడును అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ ఏం సత్యనారాయణ, పి నాగమణి, సత్తయ్య , శ్రీశైలం, కమిటీ మెంబర్స్ బిరుదొజు యాదమ్మ, భవాని, పరాన, చంద్రకళ, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కాశయ్య, కృష్ణయ్య, రమేష్, సాగర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు

## నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 6భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా గారి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ ఏప్రిల్ -6 1980లో ఏర్పడిన పార్టీ ఎందరో నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై, ఏకాత్మ మానవ తావాదం , అంత్యోదయ ఆలంబనగా. ..క్రమ శిక్షణ , అంకుటిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై..దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై... దేశాన్ని పూర్వవైభవం తెచ్చి, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ, ఈరోజు ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు.మొదటి సారిగా కేవలం 2 ఎంపీ స్థానాల్లో విజయం సాధించిన పార్టీ నేడు 300 పైగా ఎంపీ స్థానాల్లో గెలిచి దేశంలో దాదాపు 19 రాష్ట్రంలో అధికారం సాధించుకొని దేశ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నదని అన్నారు... రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో పోగుల వెంకటరెడ్డి, చిరుమామిళ్ల గిరి, దుదిమెట్ల సత్యం, సింగారం గిరి, బీజేవైఎం అధ్యక్షులు నాంపల్లి సతీష్, వేలాద్రి,సాంభశివ, లక్ష్మయ్య,కోట మల్లేష్, లింగస్వామి, శ్రీధర్ రెడ్డి, శంకర్, శ్రీకాంత్, రాంబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## మహబూబాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబాల అంబరీష ని పరామర్శించిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి మరియు సిబ్బంది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6 మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ అంబాల అంబరీష మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో తల్లి అంబాల దుర్గమ్మ పరమదించగా వారి స్వగ్రామం జమాండ్లపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ డీఎంహెచ్వో డాక్టర్ కళావతి బాయి వెంట డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సుధీర్ రెడ్డి, మరియు వైద్య సిబ్బందితో కలిసి పరామర్శించినారు.



## బహిరంగ సభకి తరలి వెళ్లిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ చలో తుక్కుగూడ కి మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి ముఖ్య నాయకులు,గ్రామ అధ్యక్షులు,యూత్ నాయకులు,మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయికింది చిన్న కోటయ్య,మండల ఆర్గనైజర్ సయ్యద్ ఖాదర్,యూత్ కాంగ్రెస్ నాయకులు గాంధీ,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ సద్దాం,వెంకయ్య,గోపాల్,రవి,రాజు,మల్లయ్య విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చెందిన భారతానికి మన మోడీ గ్యారెంటీ ప్రచార రథం

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 6మద్దులపల్లి గ్రామంలో ఈరోజు పార్టీ ఆవర్భవించి నేటికి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈరోజు మద్దులపల్లి గ్రామంలో మోడీ గారి ప్రచార రథం ద్వారా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ గ్రామాల్లో ప్రధాని నరేంద్ర మోడీ గారి నిధులతో నడుస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది ఉచిత రేషన్ బియ్యం ఉజ్వల ఉచిత గ్యాస్ వీధి దీపాలు చెత్త సేకరణ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిసి రోడ్లు రైతు వేదిక నర్సరీలో మొక్కల పెంపకం బాలింతలకు పౌష్టికాహారం స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ కరోనా వ్యాక్సిన్ కిసాన్ సామాన్ యోజన ఈశ్రం కార్డు ఆయుష్మాన్ భారత్ కార్డు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అటల్ బీమా యోజన రైతులకు ఎరువుల సబ్సిడీ గ్రామ సడక్ యోజన ముద్ర లోన్ సుకన్య సమృద్ధి యోజనఇంకా ఎన్నో మరెన్నో , పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అని దిన దిన అభివృద్ధి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు .... మన తెలంగాణ బాగుపడాలి అంటే అది కేవలం మోడీ గారి డబుల్ ఇంజన్ భాజపా సర్కార్ వల్ల మాత్రమే సాధ్యం అవ్తుంది... అందరం బీజేపీకి ఓట్ వేద్దాం....

## చికిత్స కన్నా నివారణ మిన్న,వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ను సంప్రదించండి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6 సీనియర్ సివిల్ జడ్జి, సురేష్. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కురవి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు. రోగం వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే, రోగం రాకముందే లక్షణాలు కన్పించినప్పుడే ముందస్తుగా చికిత్స తీసుకోవడం వలన ఖర్చు మరియు శ్రమ తగ్గుతుందని, అలాంటి జాగ్రత్త చర్యల వలన ఎన్నో మెరుగైన ఫలితాలు ఉంటాయని, వేసవికాలం వచ్చిందని ఎండలో తిరగడం వలన వడదెబ్బ తగిలి ప్రజలు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని వడదెబ్బ తలిగి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అందువల్ల అత్యవసర పరిస్థితుల్లో తప్ప అనవసరంగా ఎండలో తిరిగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని ఎండ లేని సమయంలో పనిచేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఏదైనా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని తద్వారా మనం వడదెబ్బ నుండి రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు. చట్టాలపట్ల అవగాహన ఉంటే తప్పు జరుకముందే మనం జాగ్రత్త పడవచ్చని, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని, ఈరోజు కురవి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జడ్జి చెప్పారు. మోటారు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మన వాహనాన్ని ఇతరులకు ఇస్తే వారు ఆక్సిడెంట్ చేసినప్పటికీ వెహికిల్ యజమానిగా మీరుకూడా శిక్షకు గురి కావాల్సి వస్తుందని తెలియజేసారు.ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యుల వీధిన పడతారని తెలియజేశారు.పొక్సో చట్టం గురించి మాట్లాడుతూఈ మధ్యకాలంలో ఆడపిల్లలు మరియు ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని తెలియని వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారుమెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారు అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు.ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చు.అదేవిదంగా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రధాన వక్తగా పాల్గొన్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది కొనుక్కుంటే వచ్చేది కాదని, మంచి ఆలోచనలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, 100 కోట్ల రూపాయలు ఉన్న కూడా ఒక రక్తపు చుక్కలు తయారు చేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే మనిషి బతుకుతాడని, భౌతిక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమని, దానికోసం యోగ, ఆధ్యాత్మికత, సేవా గుణాలను పెంపొందించుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు నిలబడి కలబడాలని, తాత్కాలికమైన సమస్యల కోసం శాశ్వతమైన జీవితానికి చరమాంకంపాడోద్దని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించినప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విరాజిత మాట్లాడుతూ ఏ సమయంలో ఏ ఆపద వచ్చినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోపి, కోర్ట్ కానిస్టేబుల్ లింగయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు .

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనం ఆకస్మిక పర్యటన చేసిన

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వై త్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6 శనివారం నాడు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కురవి మండల పరిధిలోనీ బలపాల, గజతండా, మహబూబాబాద్ పట్టణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనం ల ఆకస్మికంగా తనిఖీ చేశారు.బలపాలలో జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హైస్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్ ల సుందరీకరణ (చదువు) గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఐదు హెల్త్ సబ్ సెంటర్లు ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతినీ, అడిగి తెలుసుకున్నారు, వేసవికాలం దృశ్య ప్రతి సబ్ సెంటర్లు ద్వారా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద (ఓఆర్ఎస్) ప్యాకెట్లు కావలసిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రూపొందించిన త్రాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారం గుడ్లు, పాలు, నూనె, బాలామృతం, పప్పులు సమయానికి అందించాలన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనం, సఖి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. నిరాధారణకు గురైన తల్లిదండ్రులు లేని పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునేందుకు వారి సంరక్షణ చూసుకునే విధంగా కేంద్రాలు పనిచేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కురవి తహసిల్దార్ యూ.సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వసతి గృహాల నిర్వాహకులు డి.లక్ష్మి, సుగుణ మనీషా కళ్యాణి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ రైతులతో చెలగాటం

**రైతులకు భరోసా కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ పిలుపుతో రైతు భరోసా నిరసన దీక్ష.**

**రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.**

**2 లక్షల రైతు రుణమాఫీ ఎప్పుడు**

**రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్,**

**రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు.**

**కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండుడు లేదు.**

**కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చింది. రైతు కన్నీరు వచ్చింది..**

**పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.**

**రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. .**

**కరెంటు లేదు, నీళ్లు లేవు. రైతు కన్నీళ్లే మిగిలాయి.**

**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి.**

**ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి**

**కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్..**



జనసముద్రం న్యూస్ మునగాలప్రతినిధి ఏప్రిల్ 6 సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి వరి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దే నని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నామని తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండుడు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం ఆయన అన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు మృతి చెందారని వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదని ఆయన అన్నారు.ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని ఆయన తెలిపారు.కరెంటు లేదు, నీళ్లు లేవు.రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రం ఏర్పాట్లు



కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 6మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఈరోజు శనివారం నాడు ఎమ్మార్వో సుధాకర్ గారు మరియు ఎంపీడీవో గారు చేతుల మీదుగా చలివేంద్రం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రతి గ్రామపంచాయతీ లో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి అవసరాలు ఎండాకాలం దృశ్య ఏర్పాటు గ్రామపంచాయతీలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ సెక్రెటరీలకు ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధికారులు ఏవో తారా దేవి,గ్రామ సెక్రటరీలు అనిల్ కుమార్ వెంకటేశ్వర్లు అనీలు రవి తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం







## జూలకంటి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల,వెల్దుర్తి. నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ని మాచర్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు వెల్దుర్తి లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బ్రహ్మారెడ్డి ని కలిసిన వారిలో కంభంపాటి అనిల్ కుమార్ మరియు పలువురు ఆర్యవైశ్య నాయకులు ఉన్నారు.



## వైర్ రాడ్ మిల్ 2 ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి

జనసముద్రం న్యూస్,ఉక్కు నగరం,విశాఖపట్నం,ఏప్రిల్6, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వైర్ రాడ్ మిల్ 2 ని స్థాపించిన అచిర కాలంలోనే వార్షిక ఉత్పత్తి 6 లక్షల టన్నుల రికార్డ్ స్థాయి ఉత్పత్తి సాధించింది. ప్లాంట్ లో నూతన వేతన ఒప్పందం ఇంకా అమలు కానప్పటికీ, ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ని భారీ గా తగ్గించినప్పటికి, ఇతర ఆర్థిక ప్రయోజనాలు నిలిపి వేసినప్పటికీ, కార్మికులు ప్లాంట్ మీద మమకారంతో, బాధ్యత తో, ఆకుంఠిత దీక్షతో, రేయింబవళ్లు కష్టపడి పని చేసి రికార్డ్ స్థాయిలో గత ఆర్థిక సంవత్సరం 6 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించిన సందర్భంగా డబ్ల్యు. ఆర్. యం 2 ఉద్యోగులందరికి ప్రోత్సాహక బహుమతులు అందించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సి.జి.యం (వర్క్స్) అజయ్ కుమార్ సోబితి, సి.జి.యం. (మిల్స్) శ్రీనివాస్ ప్రసాద్, డి.జి.యం. (ప్లాంట్ హెచ్ ఆర్) చక్రవర్తి, వైర్ రాడ్ మిల్ 2 విభాగాధిపతి కె.వి. దినకర్ లను కల్సి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యూ రామస్వామి, డబ్ల్యూ ఆర్ యం 2 కార్యదర్శి సి.హెచ్. అరుణ్, అధ్యక్షులు ఆర్. రామ్మోహన్, త్రిఫ్ట్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్, యస్. సంతోష్ కుమార్, టి. శ్రీనివాసులు, వి. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థికి కనీస మర్యాద ఇవ్వరా

చిట్వేలి జనసముద్రం మార్చి 6అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అగ్రవర్ణాల ఆధిపత్యం ఎలా ఉంటుందో ప్రత్యక్ష సాక్ష్యం కోడూరు ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పక్క ఎంపిక కాబడిన అరవ శ్రీధర్ రూపానందరెడ్డి కూర్చుని ఉండగా కేవలం అరవ శ్రీధర్ మాత్రమే నిలబడి ఉండడం తీవ్ర విమర్శలకు తా విస్తుంది దేశానికి స్వతంత్రం వచ్చి మాదాపూర్ 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఏంటి ఈ న్యాయం ఒక ఎమ్మెల్యే అభ్యర్థికి స్వతంత్రత ఉండదా షెడ్యూల్డ్ కులాల వారిలో చదువుకున్న వాళ్ళు ఎమ్మెల్యేలు కాకూడదా పవన్ కళ్యాణ్ గారు కోడూరు నియోజకవర్గంలో మీ పార్టీలో పోటీ చేసే వారే లేరా జనసేన జెండా పది సంవత్సరాలు మోసి కష్టపడి ఎన్నో కష్టపడిన వాళ్ళు ఎందరో ఉన్నారు వారందరికీ గుర్తింపు ఇవ్వకుండా కేవలం తెలుగుదేశం పార్టీ నుండి అప్పటికప్పుడు మీ పార్టీలో దించుకుని ఓ నియోజకవర్గపు ముఖ్య అనుచరుడిని మొక్క వారి పల్లి వైసీపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ కి జనసేన టికెట్ ఇచ్చారు కనీసం అభ్యర్థి యొక్క పరిస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా చూసినప్పుడు చాలా బాధేస్తుంది కానీ షెడ్యూల్డ్ కులాలు తెగలలో వారిలోని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## ప్రాజెక్టులను నిర్మించుకుని పల్నాడు సస్యశ్యామలం చేసుకుందాం.... మాచర్ల ఎన్డీయే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 6, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసుకుని పలనాడు ప్రాంతంలో బీడు భూములను కృష్ణ జలాలు పారించి సస్యామలం చేసుకుందామని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల మండల పరిధిలోని నాగులవరం, సుబ్బారెడ్డి పాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న బ్రహ్మారెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు కూడా చేయలేకపోయారని చేశారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి నీటి కులాయి ఇచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతాయని ఆయన తెలిపారు.

# రైల్వే కోడూర్ లో భారతీయ జనతా పార్టీ “44వ వార్షికోత్సవం” ఘనంగా జరిపిన నాయకులు, కార్యకర్తలు

### ఈ కార్యక్రమానికి 250 బైకులు తో రాలి.. వందల సంఖ్యలో అభిమానులు రావడం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- ఏప్రిల్ 6 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు మండలంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆఫీస్ దగ్గర నుండి రాజ్ కన్విన్స్ వరకు, మరియు కొత్త బస్టాండ్ నుండి చిట్వేల్ రూట్ లో పాత బస్టాండ్ వరకు వచ్చి అక్కడనుండి మరలా భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్దకు సుమారు 250 బైకులతో ర్యాలీని నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు 500 మందికి పైచిలుక ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి కార్యకర్తలకు అభిమానులకు రైల్వే కోడూరు బిజెపి మండల అధ్యక్షుడు “బాల” ధన్యవాదాలు తెలిపారు, రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచుపుతూ జగన్ జైలుకి రైల్వే కోడూర్ ఎమ్మెల్యే ఇంటికి పంపించడం” తధ్యం” అని భారతీయ జనతా పార్టీ రాజంపేట సభ్యుడు సురేష్ చెప్పుకొచ్చారు, వైసీపీ గవర్నమెంట్ లో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు దోచుకోవడం దాచుకోవడం తప్ప అంటూ ఎద్దొవా చేశారు, ఈ త్రిబుల్ ఇంజన్ గెలుపుని అడ్డుకునే శక్తి వైఎస్ఆర్సిపి కి లేదు అని చెప్పడం జరిగినది, ఈ కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలు ,అభిమానులు ,వందల సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# 11రోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-22వ వార్డులో గడప గడపకు ప్రచారం..... విది వీధినా ఘన స్వాగతం పలికిన ప్రజానీకం**

**-జై జగన్... జై కొడాలి నాని నినాదాలతో.... ఉత్సాహంగా పాల్గొన్న యువత**

**-రాష్ట్రంలోని ఎస్సీ...ఎస్టీ... బీసీ...మైనారిటీ... పేద వర్గాల ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి సీఎం జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది**

**-తన చీప్ పబ్లిసిటీ కోసం రాష్ట్రంలోని పేదవర్గాల ఆత్మగౌరవాన్ని చంద్ర బాబు రోడ్డు పాలు చేశాడు**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్ 06. గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం 11రోజుకు చేరుకుంది . 22వ వార్డు ఎమ్మెల్యే కొడాలి నాని నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో, వీధి వీధినా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలినానికు విజయవాడ రోడ్డులో వైఎస్ఆర్సిపి శ్రేణులు , ప్రజానీకం గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ గడప గడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా, పూల మాలలతో వార్డు ప్రజలు సత్కరించారు. వార్డులోని దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ఎమ్మెల్యే నాని ప్రార్థనలు నిర్వహించారు.వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు..గజమాలలతో స్థానికులు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ అయినా....బీసీ అయినా..... పేదవారైనా ప్రతి ఒక్కరూ గౌరవాన్ని కోరుకుంటూ, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలను కుంటారన్నారు.సీఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు పొందుతున్న ప్రభుత్వ సహాయ వివరాలు పక్కింటి వారికి కూడా తెలియకుండా....రాష్ట్రంలోని ఎస్సీ...ఎస్టీ...బీసీ... మైనారిటీ... పేద వర్గాల ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి సీఎం జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. తన రాజకీయ స్వార్థానికి వృద్ధ, వికలాంగ, వితంతువులు పింఛను కోసం సచివాలయాల వద్ద పడిగాపులు కాసే పరిస్థితికి చంద్రబాబు తీసుకొచ్చారని కొడాలి నాని దుయ్యబట్టారు.రాష్ట్రంలోని ఎస్సీ..ఎస్టీ... బీసీ.. మైనారిటీ... అగ్రకుల పేదలు ఇలా ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించే రోజులు సీఎం జగన్ తీసుకొస్తే, తన రాజకీయ స్వార్థానికి చంద్రబాబు పేద వర్గాలను అవమానిస్తున్నారని ఎమ్మెల్యే నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీచ రాజకీయ చేస్తున్న ప్రతిపక్షాలకు తమ ఓట్లతో ప్రజలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసిలు గోళ్ళ రామకృష్ణ ,కందుల దుర్గా కుమారి,ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి,కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి,పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలిబెగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య,వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మదుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ,22వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసలాది శేఖర్ బాబు, కిలిమి వెంకటరెడ్డి, నీలాపు మోహన్ రెడ్డి, ఎన్.వి మోహన్ రెడ్డి, పాల గోపాలకృష్ణారెడ్డి వేలం వీరబాబు, తాచుపల్లి శివప్రసాద్ నాయుడు, ఆవుల శ్రీను, అడపా శ్రీకాంత్.నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సైమన్, చుండురి శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్, కొంకితల ఆంజనేయ ప్రసాద్,రమణ కుమార్, కృష్ణ కిషోర్ ,రావులకొల్లు సుబ్రమణ్యం, రావుల కొల్లు నాగమల్లేశ్వర రావు, తోటా శివాజీ,బలుసు జితేంద్ర,%మీాజీజ% స్టేట్ డైరెక్టర్ షేక్ సయ్యద్,కట్టా రాంబాబు, కే.రవీ ,వీరిశెట్టి నరసింహారావు, జోగా నాగేశ్వరరావు,వెంపల అప్పారావు,మండాది శ్రీను, పర్వతనేని ఆనంద్,అడపా పండు , పంచకర్ల వెంకట్, మహమ్మద్ ఖాసిం అబూ, అబ్దుల్ రజాక్,వడ్లాని సుధాకర్, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి, మూడేడ్ల ఉమా,దారం నరసింహారావు, మొండ్రు వెంకటేశ్వరరావు, జోగా సూర్య ప్రకాష్,జోగా కిషోర్, సింగిరెడ్డి గాగారిన్, వంగపండు బ్రహ్మాజీ,లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్,రిటైర్డ్ సిఐ పి.వెంకట్రావు, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పవన్, కలపాలకిరణ్, గానుగుల ఆనందమురళి, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, చుండి బాబి, గుదే రవి, మూడేడ్ల రామారావు,డాక్టర్ ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,జిల్లా యూత్ కార్యదర్శి పాపిసెట్టి ప్రసాద్, నిరుడు ప్రసాద్,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్, కొత్తూరి లక్ష్మీనారాయణ,అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు, బెజవాడ రాంప్రసాద్,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, పొట్లూరి మురళి, మామిళ్ల ఎలీషా, శ్యామ్ కుమార్, నందూరి ఉమా శంకర్,కలపాల నాగులు,గొకరకొండ హరినాద్,పుల్లేటికుర్తి కృష్ణ,దుగ్గిరాల శేషు,నల్లూరి శ్రీనివాసరావు, జాగా కిషోర్, తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,పప్పు యాదవ్, వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, కొండపల్లి కుమార్ రెడ్డి,సర్దార్ బెగ్, కంచర్ల జగన్,రవి స్వీట్స్ మోహన్, కాకుల విష్ణు,ఎండి యాకూబ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అబ్దుల్ రహిం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్, దేవరపల్లి కోటి, లోయ కన్నా,యార్లగడ్డ సత్యభుషన్, కోటప్రోలు నాగు, కర్రే నాని, సాల్ట్ బాబ్జి,జొన్నలగడ్డ అజయ్,బెజ్జం సువర్ణ బాబు,పసలాది శేఖర్, దోమ రఘు,మచ్చా పద్మ, రేమల్లి దాస్ కుమార్,కుంభం నాగమణి,దారం కాంచన కుమారి, శేషం నిర్మల , కొండా నాగమయ్య,గిరి బాబాయ్ ,పాలడుగు రామ్ ప్రసాద్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్ లో పర్యటించిన కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.06.కూటమి పార్టీల నేతలతో కలిసి మున్సిపల్ త్రాగునీటి చెరువుల్లో నీటి నిల్వలను పరిశీలించిన రాము.పాతచెరువుకు మూడేళ్ల క్రితం గండిపడిన,నేటి వరకు మరమ్మత్తులు చేయకపోవడంతో 36 ఎకరాల చెరువు పరిస్థితుల్ని మీడియాకు చూపించిన రాము. పాలకుల నిర్లక్ష్యం - అధికారుల బాధ్యతారాహిత్యంతో గుడివాడ ప్రజలు నీటి కష్టాలు పడుతున్నారువేనిగండ్ల రాము పాయింట్స్ఏ వార్డుకి వెళ్లిన త్రాగునీరు రావడంలేదని మహిళమ్మ తల్లులు ఆవేదన చెందుతుండడంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలించేందుకు వచ్చాము.రిజర్వాయర్లు,సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ అన్ని వసతులు ఉన్న ప్రజలకు తాగునీరు సరఫరా చేయలేకపోతున్నారు.టిడిపి ప్రభుత్వ హయంలో ప్రణాళిక బద్ధంగా పనిచేసేవాళ్ళం.ఎమ్మెల్యే అంటే ప్రజల అవసరాలపై అవగాహన కలిగి ఉండాలి,దేశ రాజకీయాలు తప్ప గుడివాడ ప్రజల సమస్యలు ఎమ్మెల్యే పట్టవు.అస్మదీయ కాంట్రాక్టర్లకు కమీషన్లు తీసుకొని డబ్బులు పంచుతున్న తెలివిలో, కొంచమైనా ప్రజల కోసం ఆలోచించి ఉంటే ఇంతమంది కష్టపడాల్సిన అవసరం ఉండేది కాదు.వేసవి సీజన్ ప్రారంభంలోనే ఇలా ఉంటే రాబోవు రోజుల్లో పరిస్థితి ఏంటి.కాలవలు వదిలిన తర్వాత అయినా, అధికారులు బాధ్యత తీసుకొని పూర్తిస్థాయిలో నిరు నింపేలా చర్యలు తీసుకోవాలి. మూడేళ్ల క్రితం పాత చెరువుకు గండి పడితే, నేటి వరకు పూడ్చుక పోవడంతో 36 ఎకరాల చెరువు అందుబాటులో లేకుండా పోయింది.వచ్చే ఏడాదిలో పాత చెరువు గండి పూడ్చి,ఆ చెరువును కూడా అందుబాటులోకి తెస్తాం.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు పాయింట్స్ప్రభుత్వ నిర్లక్ష్యం ,సరైన సమయంలో స్పందించకపోవడంతోని ప్రజలకు నీటి కష్టాలు.పాలకులు అధికారులు చేస్తున్న తప్పులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.త్రాగునీరు అందక ప్రజలు అహకారాలు పెడుతున్నారుచెరువుల్లో సరిపడా నీళ్లు ఉన్న ప్రజలకు త్రాగునీరు ఎందుకు వదలడం లేదు అర్థం కావడం లేదు.మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస్ రావు పాయింట్స్ప్రజలు కష్టపడితే మనకెందుకులే అన్నట్లు అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. 2014నుండి 19మధ్య ఎప్పుడు ఇలాంటి సమస్య తలెత్తలేదు,మోటర్లు పెట్టి ముందస్తు చర్యలు తీసుకునే వాళ్ళు.ప్రజలకు అవసరమైన ప్రతి చోట రిజర్వాయర్లు ఉన్నాయి, అయినా త్రాగునీరు సరఫరా చేయకపోవడం దారుణం.మూడేళ్ల క్రితం పాత చెరువు గండిపడ్డ, పుడ్చకపోవడం కూడా త్రాగునీటి సమస్యకు ఓ కారణం.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులు, ప్రజానీకం పాల్గొన్నారు.

జనసముద్రం



# నగదు జప్తు కేసులను 24 గంటలలోపే పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడి




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 6 శాంతిగా, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించే బాధ్యత డిఇఓలు, ఎస్పీలదే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల లిఅధికారులు, ఎస్పీలకు దిశా, నిర్ధేశం.. వీడియో కాన్ఫరెన్స్ లోలి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్..ఏలూరు, ఏప్రిల్, 6... రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా మరియు న్యాయబద్ధంగా నిర్వహించవలసిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎస్పీలపైనే వుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. అమరావతి అందరూ సమన్వయం, ఓర్పుతో వ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనలతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఇందులో భాగంగా ఏలూరు ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, పివో ఐటిడిఏ ఎం సూర్యతేజ, డిఆర్వో డి. పుష్పమణి, జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు వీడియోకాన్ఫరెన్స్ లో హాజరయ్యారు. ఎన్నికల కమీషన్ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి హింసకు, రీపోలింగ్ కు తావులేకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఇంటర్నల్ సరిహద్దులు, జిల్లా సరిహద్దుల్లో పటిష్టంగా చెక్ పోస్టుల వద్ద నీఘాపెట్టి గంజాయి, లిక్కర్, నగదు, ఉచిత అక్రమ రవాణా వస్తువులపై తనిఖీలు పటిష్టంగా చేపట్టాలని ఎన్నికల అధికారులకు సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ. 50/- వేలకు మించి నగదు కలిగివుంటే వెంటనే జప్తుచేయాలని వ్యాపారులు, సాధారణ పౌరుల విషయంలో ఆచి తూచి అడుగు వేయాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని ఇందుకే రాష్ట్ర మంతా ఒకే విధానాన్ని అవలంభిచేలా ఎస్.ఓ.పిని రూపొందించి కమ్యూనికేట్ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన పిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని పిర్యాదులపై జిల్లాస్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని సూచించారు. రూ. 10 లక్షలకు పైబడి జప్తుచేయబడిన నగదు, బంగారం ఇతర విలువైన వస్తువుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇన్ కంటాక్స్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిస్పోజల్ ఫారమ్స్ పెండెన్సీ, ఎంసిసి రిపోర్టు, గ్రీవెన్స్ కమిటీ సీజ్, ఎంసిసి వైలెన్స్ , సి విజిల్ కేటగిరి క్యాష్ రిపోర్టు, ఎన్ఫోర్స్మెంట్ మోడల్ కోడ్ రిపోర్టు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీల ద్వారా సమాచారంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులైన ఎన్ఎస్ కె. ఖాజావలి, ఎం. ముక్కంటి, కె. అద్దయ్య, వై. భవానీశంకరి, కె. భాస్కర్, కలెక్టరేట్ ఏవో కాశీవిశ్వేశ్వరరావు, నోడల్ అధికారులు, జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్.సుబ్బారావు, డిపివో తూతిక శ్రీనివాస విశ్వనాధ్, అబ్రహాం, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ భానుశ్రీ, ఎన్నికల నిర్వాహక అధికారులు, పాల్గోన్నారు.

# నందివాడ మండలంలో కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.06.ఒడ్డులమేరక గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాముగ్రామ సెంటర్ వద్ద రాముకు ఘన స్వాగతం పలికి ఒడ్డులమేరక గ్రామ పెద్దలు, టిడిపి నేతలు.ప్రజలు,కూటమి పార్టీల శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టిన రాము. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు.గ్రామంలోని బిసి సంగియులతో ప్రత్యేకంగా సమావేశమైన రాము.మన రాష్ట్ర అభివృద్ధి – భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు చంద్రబాబుకు మద్దతు తెలుపుతు – కూటమి పార్టీలకు ఓట్లు వేయ్యలని విజ్ఞప్తి చేసిన రామురాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసి రావు,గ్రామ టీడీపీ నాయకులు పెద్దిబోయిన సాంబశివరావు ,కొలుసు ఏసుబాబు ,పెద్దిబోయిన రమేషు ,జొన్నలగడ్డ ప్రసాదు ,మెరుగుమాల శ్రీనివాసరావు ,మెరుగుమల రామయ్య ,పెద్దిబోయిన ఆంజనేయులు ,పెద్దిబోయిన వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ నాయకులు చాట్రగడ్డ రవి , మూవీ సింగాల రాధాకృష్ణ ,ముళ్ళపూడి రమేష్ చౌదరి ,కలపాల భద్రం ,మసిముక్కు వేణు ,మద్దాలి ఇస్సాకు ,అందుగుల్ల యేసువాదం ,ప్రభాకర్ రెడ్డి ,రామకూరి సాల్మన్ ,తాతినేని మురళీ కృష్ణ ,నేరుసు నాగరాజు,గండేపూడి ప్రసాద్ ,అట్లూరి స్వరూప్ ,లక్ష్మణరావు మెరుగుమాల ,ఖడ్గ రామారావు ,రావూరి ఏడుకొండలు ,కొడాలి రామ రాజు ,సింగవరపు ప్రభాకర్ ,రాఘవ రెడ్డి,సుబ్బా రెడ్డి,పేద్దుబోయిన పెద్ద గిరటయ్య ,దాసం చిన్న రాంబాబు,పులకలేటి సతీష్ ,తలపోతు నాగమల్లేశ్వరరావు,చలం,నంబూరి రాకేష్, బిజెపి నాయకులు వాసుపల్లి రాంప్రసాద్ ,పొన్నగంటి శేషాచారి ,కుట్టుపల్లి రాము.గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోపాలపురం అభ్యర్థి తానేటి వనితమ్మసమక్షంలో వైసీపీ లోకి పలువురు చేరిక

(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గంపతినిధి)దేవరపల్లి, ఏప్రిల్6 :గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో వైసిపి లో చేరికలు రోజు రోజుకి జోరందుకుంటున్నాయి. దేవరపల్లి మండలంలోని దుద్దుకూరు గ్రామంలో కాండ్రు రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ మద్దతు దారులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామంలోని. 7 కుటుంబాలు వైసీపీలో చేరాయి. వారికి గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో దుద్దుకూరు. గ్రామం.నుండి కొమ్మర చిన్న, జొన్నకూటి కాంతారావు, కళ్లేపల్లి కార్తీక్, తాడిగడప విక్టర్, కాండ్రకోట సోమరాజు, కొప్పాక ఏసు తదితరులు టీడీపీ నుండి వైసీపీ లోనికి చేరారు. జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలకు, పార్టీలకు అతీతంగా తమ కుటుంబాలకు జరిగిన మేలును గుర్తించి పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి దుద్దుకూరు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా భారతీయ జనతా పార్టీ 44వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం

### జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను

కామేపల్లి మండలం జన సముద్రం ఏప్రిల్ 6:ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటికీ 44 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా రోజు 6 ఏప్రిల్ 1980 ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటిస్తూఅనేకమంది నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే ప్రతి కార్యకర్తకు మరియు శ్రేయోభిలాషులకు అందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జాల శ్రీను, శుభాకాంక్షలు ఈరోజు మా ఇంటి పైన ఈ చారిత్రాత్మక దినాన సూర్యోదయ సమయంలో బిజెపి జండా ఎగరవేయడం జరిగింది భారత్ మాతాకీ జై .జై నరేంద్ర మోడీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో మద్దులపల్లి పోలింగ్ సెంట్రల్ లో (పోలింగ్ బూత్ 231.232 శక్తి కేంద్రాలలో) టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ ప్రతి ఇంటి దగ్గర నుంచి కార్యకర్తలు టిఫిన్ బాక్స్ తీసుకొని వచ్చి ఈ కార్యక్రమంలో సైదులు నాగేశ్వరావు శ్రీను వీరబాబు కళ్యాణ్ త్రీనాథ్ నాగ నరసింహారావు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## మండలంలోని చెరువులను నింపి తాగునీరుని అందించాలి

### బిఆర్ ఎస్ వి నాయకులు శోభన్ బాబు



దామరచర్ల మండలం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో ఉస్మానియా యూనివర్సిటీ బిఆర్ ఎస్ వి నాయకులు శోభన్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,వారు మాట్లాడుతూ దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో చెరువులు బోర్లు పూర్తిగా ఎండిపోయి కనీసం తాగునీటికి కూడా నీళ్లు లేకుండా దయనీయమైన పరిస్థితి ఏర్పడింది,అతి సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయించుకొని చెరువులను నింపుకోకపోవడం బాధాకరమని అన్నారు,మూగజీవులు సైతం నీళ్లు లేక అలమటించిపోతున్నాయని మారేడు దూరంలో ఉన్న నాగార్జునసాగర్ నుంచి మండలానికి నీళ్లు నింపకపోవడమే కాక 100 మైళు ళ దూరంలో ఉన్న ఖమ్మం జిల్లాకు నీళ్లను తరలించుకపోవడం ఏమిటని తీవ్రంగా ఖండించారు,ఇప్పటికైనా మిర్యాలగూడ శాసనసభ్యులు దామరచర్ల మండలం పై దృష్టి సారించి సాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయించి మండలంలోని చెరువులను నింపి ప్రజల సమస్యను తీర్చాలని అన్నారు.




## జిల్లాలో విస్తృతంగా ఓటరు నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన

### స్వీప్ నోడల్ అధికారి, జినిగు మరియన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు నమోదు – ఓటు హక్కు వినియోగం, తెలంగాణా ఓటరు సంకల్ప పత్రము ప్రతిజ్ఞ, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కాలేజీలు, హాస్టల్స్, కాలనీలు, తదితర ప్రజలు అధికంగా ఉన్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే ఈరోజు, మహబూబాబాద్ పట్టణంలోని తాసిల్దార్ కూడలి లో మహిళా స్వయం సహాయక సంఘాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశంలో తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించామని సమావేశంలో పాల్గొన్న వారందరితో నా భవిష్యత్తు మన దేశ బలమైన ప్రజాస్వామ్యంతో ముడిపడి ఉంది. అందుకే రాబోయే పార్లమెంటు ఎన్నికలు 2024లో ఎటువంటి భయము, పక్షపాతము లేకుండా మరియు కులం, మతం ప్రాంతం , భాష ఇతర ప్రలోభాలకు లొంగకుండా నేను తప్పకుండా ఓటు వేస్తానని ఈ సంకల్పన్ని తప్పక నిలబెట్టుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేశారు.జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును పక్కాగా వినియోగించు కోవాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న కోరారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, డిఎస్ఓ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ గవర్నమెంట్ రావాలి.. అంటున్న "గోశాల దేవి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- ఏప్రిల్ 6 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గంలొ సత్రం మైనార్టీస్ నాయకుల మద్దతి కోరిన రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోసాల దేవి రైల్వే కోడూరు మండల అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్ ఈ సందర్భంగా గోశాల దేవి మాట్లాడుతూ ఈ దేశము రాష్ట్రము బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యము తప్ప మరి ఏ పార్టీతో సాధ్యం కాదని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు డాక్టర్ వైయస్ షర్మిల రెడ్డి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారములోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రైల్వే శాఖ కోడూరు అసెంబ్లీ అభ్యర్థి గోశాల దేవి ధీమా వ్యక్తం చేశారు తరువాత ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ కోచ్ డైరెక్టర్ మౌలానా గారిని కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరివేయాలని గోసాల దేవి తెలిపారు



## 10వ వార్డు లో జరిగిన ఇంటింటికి జూలకంటి కార్యక్రమం పాల్గొన్న జూలకంటి శోభా బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని 10వ వార్డు లో ఇంటింటికి జూలకంటి కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీయే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి జూలకంటి శోభా బ్రహ్మారెడ్డి ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. బ్రహ్మారెడ్డి నుండి గెలిపించాలని కోరారు. అలాగే వార్డులో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మహిళా కార్యకర్త ని పరామర్శించారు . ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు,10వ వార్డు ఇంఛార్జ్ బత్తుల భవానీ శంకర్, ఎస్కే జానీభాషా, 10వ వార్డు మహిళా అధ్యక్షురాలు మట్టా మంగమ్మ , అనుమోల నాని , పత్తిపాటి నాగేంద్ర , ఆరె వెంకటేశ్వర్లు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చొప్పదండిలో రైతు నిరసన దీక్ష

చొప్పదండి(జనసముద్రం న్యూస్):అసెంబ్లీ ఎన్నికలు గసిచి 4నెలలు అవుతున్నా ప్రజలకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నది అని రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్‌కోతలు, ధాన్యానికి రూ. 500బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 209 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు" అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోజున రైతు నిరసన దీక్షా నిర్వహించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన జాతరకు బయలుదేరిన గట్ల మల్లేపల్లి కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 06 జన జాతర బహిరంగ సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులునాంపల్లి మండల పరిధిలోని గట్ల మల్లేపల్లి గ్రామం ముఖ్య నాయకుల ఆద్వర్యంలో శనివారం తుక్కుగూడలో జరుగుతున్న జన జాతర బహిరంగ సభకు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన యాదయ్య,బాలరాజు, లోహిత్ రెడ్డి,సైదులు,వెంకట్ రెడ్డి,జానార్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,బిక్షమయ్య,నాగయ్య, టిపిసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరుమలేష్ హాయ్ తెల్ల ముఖ్య నేతలు పాల్గొన్నారు.